SAKSHI - 01-05-2020

# చేపల రవాణాలో జాగ్రత్తలు తప్పవు



SANCHALANA VAARTHA PATRIKA
లీడర్
LEADER

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : కరోనా నేపథ్యంలో చేపల రవాణాలో కచ్చితమైన జాగ్రత్తలు తీసుకోవాల్సిందేనని వాహనాల డ్రైవర్లకు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజీ (సీఐఎఫ్‌టీ) స్పష్టం చేసింది. ఈ మేరకు ఆ శాఖ ప్రిన్సిపాల్ శాస్త్రవేత్త డాక్టర్ ఆర్.రఘుప్రకాశ్ ఓ ప్రకటనలో కోరారు. చేపల రవాణా సమయంలో డ్రైవర్లు కూడా వివిధ పరీక్షలు జరిపించుకోవాలని, లోడింగ్, అన్‌లోడింగ్ ముందు, తరువాత కూడా రవాణాకు వాడే వాహ నాలను కూడా శుభ్రం చేయించాలన్నారు. మాస్కులు ధరించడం, శాని టైజర్ వాడదాన్ని కూడా తప్పని సరి చేయాలని ఆ శాఖ సిబ్బందికి సూచిం చారు. చేపల రవాణాకు ముందు, ఆ తరువాత కూడా ఆయా డ్రైవర్లు సంబంధిత వైద్య విభాగాల నుంచి సర్టిఫికెట్ పొంది ఉండాలన్నారు. కోవిడ్ కేసులు రోజురోజుకూ పెరిగిపోతున్న నేపథ్యంలో నిత్యావసరాల మాదిరి అధికారుల పర్యవేక్షణ తప్పని సరి అని డాక్టర్ ఆర్. ఆర్. ప్రకాశ్ పేర్కొన్నారు. చేపల రవాణా ద్వారా వైరస్ మరింత వ్యాపించే అవకాశాలుండడంతో వాహనాల సిబ్బంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనలు పాటించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు సిబ్బంది పాటించాల్సినవి, పాటించకూడని అంశాలను పేర్కొంటూ ఓ పుస్తకం కూడా విడుదల చేశారు.